డిగ్రీ గెస్ట్ ఫ్యాకల్టీ ను తొలగించడం సరైనది కాదు.

౦ వేతనాలను .వెంటనే చెల్లించాలి.

౦-డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ కళాశాల అధ్యక్షుడు పోరెడ్డి సత్యనారాయణ.

లక్షెట్టిపేట్ మే 3: (వుదయం విలేఖరి(:డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ సేవలను విద్యా సంవత్సరం చివరి వరకు కొనసాగించి పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ కళాశాల అధ్యక్షుడు పోరెడ్డి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం లక్షెట్టిపేట డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల సమావేశాన్ని నిర్వహించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ... గెస్ట్ లెక్చరర్స్ ను పూర్తి అకాడమిక్ ఇయర్ కు ఎంపిక చేసుకుని యూనివర్సిటీల అల్మానిక్ ప్రకారం, ఏడాదిలో 6 లేదా 7 నెలలకు మాత్రమే పని చేయించుకుని ఆ తర్వాత మీ దారి మీదే అనే తీరు గెస్ట్ లెక్చరర్స్ కు తీవ్ర మానసిక సంఘర్షణకు, మనోవేదనకు గురి చేస్తుందన్నారు. విద్యార్థులకు ప్రిపరేషన్ హాలిడేస్, ఫెస్టివల్ హాలిడేస్, ఎగ్జామ్స్ జరుగుతున్నాయనే కారణంగా పాఠాలు బోధించడం లేదని గెస్ట్ లెక్చరర్స్ సేవలకు విరామం ఇవ్వడం, జీతాలు లేకుండా పని చేయించుకోవడం రాజ్యాంగ విరుద్ధం అని

ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర విద్యా సంస్థలలో అనుసరించని పద్ధతిని డిగ్రీ లెక్చరర్స్ పై చూపడం ఎంతవరకు న్యాయం అని ప్రశ్నించారు. కే జీ బీ వీ, రెసిడెన్సీయల్ లలో గేస్ట్ లెక్చరర్స్ ను విద్యా సంవత్సరం చివరి వరకు కొనసాగిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో ఈ విధానాన్ని అమలు చేయడం ఉన్నత విద్యావంతులైన డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ ను చిన్న చూపు చూడటమే అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గెస్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు సతీష్ కుమార్, మహేష్, రవీందర్, భవాని, రాజేశం, రాయలింగు,సుమారు 15 మంది గెస్ట్ లెక్చరర్స్ పాల్గొన్నారు.

మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దు

బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు

ముధోల్, మే3 (వుదయం ప్రతినిధి)ముధోల్:బీజేపీ, కాంగ్రెస్ చేస్తున్న మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు అన్నారు. శుక్రవారం ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉమ్మడి ముధోల్ మండల కార్యకర్తల సమావేషంలో పాల్గొని మాట్లాడారు. అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. గతంలో కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, నేడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అమలును ప్రజలు బేరిజు వేసుకుని అభివృద్ధి చేసే పార్టీని ఆదరించాలని విన్నవించారు. పార్టీని ఎందరో నాయకులు వదిలివెళ్లిన కార్యకర్తలు పార్టీ వెంటే ఉన్నారని గుర్తుచేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో ఉన్నత పదవులు అనుభవించి నేడు పార్టీని వదిలి వెళ్లిన ప్రతి నాయకునికి ప్రజలు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. అదేవిధంగా గత 10 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి తోసిపుచ్చి ప్రజల భావొద్వేగాలతో రాజకీయాలు చేస్తోందని, మన జిల్లాకు రావాల్సిన రైల్వే లైన్, బాసర కేంద్రియ విద్యాలయం ఇవ్వడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని అన్నారు. మతాల చుట్టూ రాజకీయాలు కాకుండా చేసిన అభివృద్ధి

చూపాలని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధికై ప్రశ్నించే పార్టీ బిఆర్ఎస్ నేనని గుర్తుచేశారు. అందుకు ప్రజల మద్దతు తనకు అందించాలని వేడుకున్నారు.

రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను పార్లమెంట్ కు పంపిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో

మాజీ మంత్రి జోగు రామన్న, ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్, నాయకులు రమాదేవి, లోలం శ్యామ్ సుందర్, విలాస్ గాదెవార్, కిరణ్ కొవ్రేవార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచమంతా మోడీ కావాలంటున్నారు

బిజెపి రాష్ట్ర నాయకులు జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి

వెల్దండ మే 3 (ఆవుద యం ప్రతినిధి) ప్రపంచమంతా నరేంద్ర మోడీ కావాలని అంటున్నారని, ప్రపంచ స్థాయిలో సంచలనాత్మక నిర్ణయాలు తీసుకున్న ఏకైక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని 500 సంవత్సరాల నాటి రామ్ మందిరాన్ని మించారని,, దేశంలో తీవ్రవాదాన్ని అనచివేశాడని,, మోడీకి తులతూగేందుకు దేశంలో ఒక్క శాతం కూడా ఎవరూ లేరని బిజెపి నేత బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పేర్కొన్నారు శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి ఎన్నం శేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కురుమిద్దె యాదగిరి లా ఆధ్వర్యంలో మాట్లాడారు నాగర్ కర్నూల్ పార్లమెంటరీ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ గెలుపు ఖాయమని కార్యకర్తలు గ్రామ గ్రామాన వెళ్లి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి పథకాలను ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో బిజెపి నేతలు జూలూరి బాలస్వామి, మోహన్ రెడ్డి, మట్ట పరమేష్ గౌడ్, గుద్దేటి రామస్వామి, శ్రీనివాస్ చారి, రవి తో పాటు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు

యువత హక్కుల సాధనలో ఏఐవైఎఫ్ ది కీలక పాత్ర

– ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి దండి సురేష్–

ఏదులాపురంలో ఘనంగా 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పాలేరు నియోజకవర్గంఖమ్మం రూరల్ వుదయం ప్రతినిధి మే 3యువత హక్కులను సాధించడంలో ఏఐవైఎఫ్ ది కీలక పాత్ర అని ఏవైఎఫ్ ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం గ్రామంలో శుక్రవారం ఏఐవైఎఫ్ (అఖిల భారత యువజన సమాఖ్య) 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏఐవైఎఫ్ జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలోని యువత 18 సంవత్సరాలకే ఓటు హక్కు కోసం పోరాటం చేసి సాధించిన ఘనత యువజన సంఘం ఏఐవైఎఫ్ ది అని తెలియజేశారు. ఇలా యువతకు సంబంధించిన అనేక హక్కులను పొందడంలో కృషి ఎనలేనిదిగా కొనియాడారు. సమాజంలో జరుగుతున్న అరాచకాలకు అడ్డుకట్ట వేసే విధంగా ప్రస్తుతం ఉన్న యువత ఆలోచన ధోరణి మార్చుకోవాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ప్రజా సమస్యల కోసం యువత ఉద్యోగ కల్పన , ఉపాధి కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్, గ్రామ శాఖ సెక్రెటరీ రామిడి రమేష్ , సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు వెన్నం భాస్కర్, మిడకంటి పెద్ద వెంకటరెడ్డి , పొన్నెకంటి రామకృష్ణ , దొంతగాని వెంకన్న, మేళ్లచెరువు రవి , ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు గణపారపు ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు వెంపటి రాము, మేళ్లచెరువు సాయి, రెబ్బగుండ్ల గోపి, ఏఐటీయూసీ నాయకులు టేకుమట్ల శ్రీను, మేళ్లచెరువు గురవయ్య, ఏర్పుల బ్రహ్మం, వల్లెబోయిన వినోద్ కుమార్ , లక్ష్మీనారాయణ, అఖిల్, చక్రవర్తి, ఏర్పుల గోపి, బద్దల నాగయ్య, విగ్నేష్, కిరణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

మే 5వ తేదీ, ఆదివారం జరగబోయే నీట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

గద్వాల మే 3 (వుదయం ప్రతినిధి)మే 5వ తేదీ, ఆదివారం నాడు జరగనున్న నీట్ – 2024 కు గాను గద్వాల్ జిల్లాలో మొత్తం 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసారని, ఇటిక్యాల మండలం ఎర్రవల్లి చౌరస్తాలో గల సరస్వతి పాఠశాలలో 200 మంది అభ్యర్థులు, అలంపూర్ లోని మాంటిస్సోరి పాఠశాలలో 312

మంది అభ్యర్థులు, వడ్డేపల్లి మండలం శాంతినగర్ లోని రాఘవేంద్ర హైస్కూల్ నందు 288 మంది విద్యార్థులు, వీరపురంలోని ఎస్ఆర్ విద్యానికేతన్ నందు 312 మంది అభ్యర్థులు మొత్తంగా గద్వాల్ జిల్లాలో 1112 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ఎర్రవలి

సరస్వతి పాఠశాల ప్రిన్సిపాల్, గద్వాల్ సిటీ నీట్ ఎగ్జామ్ కోకో ఆర్డినేటర్. వెంకటేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5.20 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1–30 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతిస్తున్నట్లు, ఒంటి గంట ముప్పై నిమిషాల తర్వాత విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించబడరని ఈ విషయాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. కావున విద్యార్థులు వీలైతే ఒకరోజు ముందుగా పరీక్షా కేంద్రాలను సందర్శించగలరు. అడ్మిట్ కార్డుతో పాటు ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో కూడా వెంట తీసుకురాగలరు. అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోపల కింది వస్తువులను తీసుకెళ్లడానికి అనుమతించరు.

లి అభ్యర్థులను బయోమెట్రిక్ ద్వారా, మెటల్ డిటెక్టర్ల సహాయంతో చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష గదిలోకి అనుమతిస్తారు

లి టెక్స్ట్వల్ మెటీరియల్, ఏదైనా స్టేషనరీ వస్తువు, జామెట్రీ/పెన్సిల్ బాక్స్.

ప్లాస్టిక్ పర్సు, కాలిక్యులేటర్, పెన్, స్కేల్, రైటింగ్ ప్యాడ్, పెన్ డ్రైవ్లు,ఎరేజర్, కాలిక్యులేటర్, లాగ్ టేబుల్, ఎలక్ట్రానిక్ పెన్/స్కానర్ మొదలైనవి అనుమతించారు.

లి మొబైల్ ఫోన్,

బ్లూటూత్, ఇయర్ఫోన్లు, మైక్రోఫోన్, వంటి ఏదైనా కమ్యూనికేషన్ పరికరం, పేజర్, హెల్త్ బ్యాండ్ మొదలైనవి అనుమతించారు.

లి వాలెట్, గాగుల్స్, హ్యాండ్బ్యాగ్లు, బెల్ట్, క్యాప్ మొదలైన ఇతర వస్తువులు, ఏదైనా వాచ్/రిస్ట్ వాచ్, బ్రాస్లెట్, కెమెరా మొదలైనవి నిషేధించబడినాయి.

లి ఏదైనా ఆభరణాలను ముందుగా తనిఖీ చేయించుకున్న తర్వాతనే అనుమతిస్తారు.

లి అభ్యర్థులు బ్లూటూత్, కెమెరా మొదలైన చిన్న కమ్యూనికేషన్ పరికరాలను దాచడానికి ఉపయోగించే ఫుల్ స్లీవ్లు, పెద్ద బటన్లు లేదా బ్యాడ్జ్లు, బ్రోచెస్ మొదలైనవి ధరించరాదు.

అభ్యర్థి పరీక్షా కేంద్రం లోపల నిషేధించబడిన ఏదైనా వస్తువును కలిగి ఉన్నట్లయితే క్రమశిక్షణా

రహితంగా పరిగణించబడుతుంది. అభ్యర్థిపై చర్య తీసుకోబడుతుంది. సంబంధిత నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోనికి రావాలని గద్వాల్ సిటీ కోఆర్డినేటర్, ఎర్రవల్లి సరస్వతి స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరావు తెలియచేసారు.

40 కుటుంబాలు బిఆర్ఎస్ కి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిక.

చెన్నరావుపేట. మే 3. (వుదయం న్యూస్ ప్రతినిధి)చెన్నారావుపేట మండల జల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి ఈ రోజు నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. మాజీ ఎంపిపి వీరా రెడ్డి తో పాటు సుమారు 40 కుటుంబాలు మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు నాయక్ ల ఆధ్వర్యంలో నేడు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో నూతనంగా చేరిన వారికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ఇందిరమ్మ రాజ్యం సాధ్యమౌతుందని రాహుల్ గాంధీ ప్రధాని కావడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే కాంగ్రెస్ కి ఓటు వేసి రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 5 గ్యారంటీలను అమలు చేసిందని,ఆగస్ట్ 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పార్టీలో చేరిన వారిలో బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు

జక్క రవి,కుర్ర మొగిలి,పర్షమీస్వామి,పాతిలాల్,రాయిడ్డి,లోకం జంపయ్య,రాజాక్,సారబ్ తిరుపతి,భద్రు,రవీందర్,వీరస్వామి,మోహన్ తో పాటు సుమారు 40 కుటుంబాలు నూతనంగా పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధు సుధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దేన రమేష్,తప్పేట రమేష్,నారాయణ రెడ్డి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్,నాయకులు జరుపుల కిషన్,తదితరులు పాల్గొన్నారు.

అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

గద్వాల మే 3 (వుదయం ప్రతినిధి)గద్వాల్, అలంపూర్ నియోజక వర్గాలకు సంబంధించి అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లమెంటరి ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు హాలు నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లమెంటరి ర్యాండమైజేషన్ నిర్వహించడం జరిగిందని అన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో పోటీ చేసే

అభ్యర్థుల సంఖ్య 20 మంది ఉన్నందున అదనంగా 888 బ్యాలెట్ యూనిట్లు అవసరం మేరకు సప్లమెంటరీ రాండమైజేషన్ నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని గద్వాల నియోజకవర్గానికి 378 బ్యాలట్ యూనిట్లు, అలంపూర్ నియోజక వర్గానికి 363 మొత్తం 741 బ్యాలెట్ యూనిట్లను కేటాయించినట్లు మిగిలిన బ్యాలెట్ యూనిట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆధీనంలో రిజర్వ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో

జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు, ఆర్.డి.ఓ రాంచందర్, ఎన్నికల సూపరింటెండెంట్ నరేష్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పేట జిల్లా ఉండాలంటే కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పండి

నారాయణపేట జిల్లా మే03 (వుదయం ప్రతినిధి)కెసిఆర్ ఇచ్చిన నారాయణపేట జిల్లా ఉండాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలని నారాయణపేట బి. ఆర్. ఎస్ మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతోమంది కృషితో నారాయణపేట జిల్లా ఏర్పడిందని అలాంటి జిల్లాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలగిస్తానని అనడంలో అర్థం ఏముందని ఆయన ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్.అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి ని అధిక మెజారిటీ తో గెలిపించాలని అప్పుడు గాని కాంగ్రెస్ పార్టీలో చలనం వస్తోందని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పట్టణ అధ్యక్షులు విజయసాగర్లతోపాటు తదితరులు ఉన్నారు.

అయిజలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

అలంపూర్ మే 3 (వుదయం ప్రతినిధి)రాబోయే పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు అలంపూర్ లో అయిజ మున్సిపాలిటీ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి,ఏఐసీసీ సెక్రటరీ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, చారకొండ వెంకటేష్, రైతు సంఘము పెద్దలు ఇతర స్థానిక ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ మండలం పరిధిలో అలాగే వార్డులలో కూడా ఈసారి పెద్ద మెజారిటీ ఇవ్వాలి అని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా ప్రజల కోసమే పోరుడుతుంది రైతుల కోసమే కొట్లాడుతుందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అందరు కష్టపడి గెలిపించండి గ్రామీణ స్థాయిలో ఇంటి ఇంటి ప్రచారం చేసి 6గ్యారంటీలను వివరిస్తూ పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఎర్రవెల్లిలో ఈనెల 5వ తేది రోజున భారీ బహిరంగ సభ కి మన" రాహుల్ గాంధీ, మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారు. కావున నడిగడ్డ వాసులు అందరు పెద్ద ఎత్తున్న వచ్చి విజవంతం చేయాలి అని కోరారు. బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి భారీ చేరికలుసీనియర్ నాయకులైన శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం అయిజ పట్టణానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, మాల లక్ష్మన్న ,వేణుగోపాల్, మరి కొంతమంది ముస్లిం సోదరుల తో కలిపి దాదాపు 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమానికి మండల, నాయకులు, కౌన్సిలర్లు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాకాలలో వైసీపీకి మరో ఎదురు దెబ్బ.

– సర్పంచ్ మధు నాయుడు పార్టీకి గుడ్ బై.

తిరుపతి జిల్లా,చంద్రగిరి,మే 03(వుదయం ప్రతినిధి): పాకాలమండలంలో

వరుసగా వైసీపీకి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. వైసీపీ ప్రభుత్వ అరాచక పాలన నచ్చక, ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబ పాలనను జీర్ణించుకోలేక ఆ పార్టీ ముఖ్య నేతలు వరుసగా పార్టీని వీడుతున్నారు. గురువారం పాకాల మండలం, మొగరాల పంచాయితీ సర్పంచ్ మధు నాయుడు కూడా వైసీపీకి గుడ్ బై చెప్పేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

సమక్షంలో, ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో మధు నాయుడు తెలుగుదేశం పార్టీలో చేరారు. రెండు సార్లు నమ్మకంతో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని గెలిపించుకుంటే నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించారని మధు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ లకు అధికారాన్ని దూరం చేసి ఉత్సవ విగ్రహాల్లా చేశారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, పులివర్తి నాని పోరాట పటిమ స్ఫూర్తిదాయకమన్నారు. మొగరాల పంచాయితీలో తిరుగు లేని మెజారిటీ తీసుకువస్తామని హామీ ఇచ్చారు. పులివర్తి నాని గెలుపు ఖాయమని స్పష్టం చేశారు.

కొత్తవేపకుప్పం నుంచి టీడీపీలోకి వలసలు జోరు.

– పులివర్తి నాని సమక్షంలో వైసీపీ నేతలు టీడీపీ తీర్థం.

తిరుపతి జిల్లా,చంద్రగిరి, మే 03(వుదయం ప్రతినిధి): నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. శుక్రవారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో, టీడీపీ నేత తాతిరెడ్డి వెంకటేష్ రెడ్డి ఆధ్వర్యంలో రామచంద్రాపురం మండలం, కొత్తవేపకుప్పం పంచాయతీల కూనేపల్లికి చెందిన మాజీ సర్పంచ్ రామభద్ర, నీల వర్ణం, గంగ ముని, ఢిల్లీ, విమల, శ్యామల, బుజ్జమ్మ, ముని లక్ష్మి, వినాయకమ్మ, కాంతమ్మ, నాగార్జున్, కళ్యాణ్, వెంకటాద్రి, మాతయ్య, విక్కీ, రాహుల్, వెంకయ్య, గిరిబాబు, జ్ఞానేంద్ర, చంద్ర, వెంకటాద్రి, వెంకటేష్, చైతన్య, శంకర్, సుబ్రహ్మణ్యం, డి సుబ్రమణ్యం, లక్ష్మయ్య పాకాల మండలంలోగాదంకి పంచాయతీ లో మిట్ట గాదంకి కి చెందిన వై సి పి నాయకులు బాబు, సుధాకర్, శేఖర్, శివరామ్, ప్రసాద్ తెలుగుదేశం పార్టీలో చేరారు. చెవిరెడ్డి కుటుంబ పాలనతో విసిగి పోయామని, నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని కొత్తగా పార్టీలో చేరిన వారన్నారు.

సన్‌స్టోన్ సహకారం తో ఎంబిఏ సూపర్ అచీవర్స్, క్లాస్ ఆఫ్ 2024ని సత్కరించిన మల్లా రెడ్డి విశ్వవిద్యాలయం

హైదరాబాద్, మే 3, 2024 – సన్‌స్టోన్ సహకారం తో మల్లా రెడ్డి విశ్వవిద్యాలయం కు చెందిన 2024 సంవత్సరపు ఎంబీఏ క్లాస్ యొక్క అసాధారణ విజయాలను మల్లా రెడ్డి విశ్వవిద్యాలయం (ఎంఆర్ యు) ఈరోజు హైదరాబాద్‌లోని మైసమ్మగూడ, దూలపల్లిలో ఉన్న ప్రతిష్టాత్మకమైన మల్లా రెడ్డి యూనివర్సిటీ క్యాంపస్ ఆడిటోరియంలో వేడుక చేసుకుంది. ఈ కార్యక్రమానికి
ముఖ్య అతిథిగా డాక్టర్ సిహెచ్ మల్లా రెడ్డి ప్రత్యేక అతిథిగా ఎంఆర్ యు వైస్–ఛాన్సలర్ విఎస్ కె రెడ్డి తో పాటుగా ప్రముఖులు హాజరయ్యారు. ఈ బ్యాచ్‌లో 70% ఇప్పటికే ఉద్యోగాలను పొంది ఉండగా , జూలై నాటికి 100% ప్లేస్‌మెంట్‌ని సన్‌స్టోన్ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిష్టాత్మక సంస్థలైన అమెజాన్, టిఎంఐ గ్రూప్, బజాజ్ అలియాంజ్, హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్, ఐసీఐసీఐ అసెట్ మేనేజ్‌మెంట్, ఐడిఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్, అంబుజా సిమెంట్ మొదలైన ప్రతిష్టాత్మక సంస్థల్లో విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. సన్‌స్టోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ మోహిత్ వాటల్ మాట్లాడుతూ, "మా లక్ష్యం అసాధారణమైన అభ్యాస అనుభవం అందించటం , విద్యను విద్యార్థులకు జవాబుదారీగా చేయడం. మల్లా రెడ్డి సర్. అతని మొత్తం విశ్వవిద్యాలయ బృందం విద్యార్థులకు ఈ ఉన్నతమైన ఫలితాలను అందించడంలో మాకు సహాయపడింది. పరిశ్రమ 4.0 నైపుణ్యాలు మరియు నగరంలో అత్యుత్తమ ప్లేస్‌మెంట్‌లతో విద్యార్థులకు సాధికారత కల్పించడాన్ని మేము నసాగించాలనుకుంటున్నాము..." అని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సిహెచ్. మల్లా రెడ్డి మాట్లాడుతూ " పరిశ్రమకు సిద్ధంగా ఉన్న శిక్షణా విధానం తో మా విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు ప్లేస్‌మెంట్ అవకాశాలను అందించటం ద్వారా విద్యార్థుల జీవితానికి అపారమైన విలువను
సన్‌స్టోన్ జోడించింది. మా విద్యార్థులు సాధించిన విజయాన్ని వారితో జరుపుకోవడానికి ఈ రోజు ఇక్కడకు రావడం నిజంగా గౌరవంగా
వుంది" అని అన్నారు అలాగే, విసి శ్రీ విఎస్‌కె రెడ్డి ఈ కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, ''విజయవంతమైన కెరీర్‌ని ప్రారంభించిన విద్యార్థులలో ఆనందం చూసి తాను సంతోషిస్తున్నాను" అని అన్నారు.

మంగపేట మండలంలో ఘనంగా ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు జన్మదిన వేడుకలులి

మంగపేట, ఏప్రిల్ 3,టవు దయం ప్రతినిధిఊ శుక్రవారంరోజు మంగపేట మండలంలో కస్తూరిబాయ్ వృద్ధాశ్రమ లో బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిచారు , కేక్ కట్ చేసి, స్వీట్స్ పండ్లు పంపిణీ చేసి 25 కేజీల బియ్యం అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మాజీ మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ , చికాలామర్రి రాజేందర్, ఎస్టి, సెల్ మండల అధ్యక్షులు, తోలెం నర్సింహారావు, మండల ఉపాధ్యక్షులు చిట్టీమల్ల సమ్మయ్య,పిఎ,సిఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్ ,మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, మండల నాయకులు, చీకీర్తి సుధాకర్, గుడిసెవా నాగేశ్వరావు, యాదడ్ల రాజయ్య, పగడాల వెంకట్ రెడ్డి, చందర్ రావు, గంగేర్ల వెంకన్న, పంజ్జల సత్యం, సోషల్ మీడియావర్యులు, బీసా సాంబయ్య, ముప్పారపు సందీప్, మూగల రాము, దయాకర్, గుడివాడ శ్రీహరి,తదితరులు పాలుగోన్నారు,

వృద్ధులు, అంగవైకల్యం కలిగిన వారికి ఇంటి నుండి ఓటు హక్కు వినియోగించుకోవచ్చు.

జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషాజగిత్యాల మే 3(వుదయం ప్రతినిధి):ఇంటి నుండి బయటికి రాలేని పరిస్తితులలో ఉన్నటువంటి వయస్సు మళ్లీనా వృద్ధులు, అంగవైకల్యం కలిగిన వారికి ఇంటి నుండి ఓటు హక్కు వినియోగించుకోవడం జిల్లాలో జరుగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా తెలిపారు. లోకసభ ఎన్నికల దృష్ట్యా 85 ఏళ్లకు పై బడిన వృద్ధులు, 40 కన్నా ఎక్కువ అంగ వైకల్యం కలిగి ఉంది ఇంటి నుండి బయటికి రాలేని వారికి ఇంటి నుండి ఓటుహక్కు వినియోగించుకోవడానికి జిల్లా వ్యాప్తంగా 36 టీములను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నేటి నుండి రెండు రోజులపాటు హెూం ఓటింగ్ ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని కోరుట్ల, జగిత్యాల, పెద్దపల్లి పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని ధర్మపురి నియోజక వర్గం లలో 849 మంది ఉన్నారని, ఇందులో కోరుట్ల నియోజక వర్గంలో 216, జగిత్యాల నియోజక వర్గంలో 374, ధర్మపురి నియోజక వర్గం లో 259 మంది ఓటర్లు హెూం ఓటింగ్ వినియోగించు కోనున్నారు అని తెలిపారు. మొదటి రోజున జిల్లా వ్యాప్తంగా 320 హెూం ఓటింగ్ లో పాల్గొని ఓటుహక్కు వినియోగించు కున్నట్లు కలెక్టర్ తెలిపారు.

చిన్నారి నంధిత రెడ్డి నీ ఆశీర్వధించిన యువ నేత ధనసరి సూర్య

ములుగు, మే 3, టవు దయం. ప్రతినిధి ,ఊ శుక్రవారంరోజు ములుగు జిల్లా జగ్గన్నపేట గ్రామం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది దేవేందర్ రెడ్డి కుమార్తె న%శీ%దిత రెడ్డి ఫల పుష్పలంకరణ వేడుక కు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ మహబూబాబాద్ పార్లమెంట్ యూత్ ఇంచార్జి ధనసరి సూర్య ఈ కార్యక్రమం లో....కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనెటి సాంబయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి మారం సుమన్ రెడ్డి, సధనందం, శ్రీనివాస్, సాంబయ్య, వేణుగోపాల్, వెంకన్న, రామకోటి రెడ్డి, వెంకటస్వామి రెడ్డి, శ్రీకాంత్, రామ్ చందర్, భూషణం, సారయ్య, మరియు మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

ప్రముఖ వ్యాపారవేత్త వేముల మాణిక్యం కుటుంబం కాంగ్రెస్ పార్టీలో చేరిక...

కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని ప్రముఖ వ్యాపారవేత్త వేముల మాణిక్యం కుటుంబ సభ్యులు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈసందర్భంగా జువ్వాడి నర్సింగరావు వేముల మాణిక్యం కూతురు
చింత రూప మాణిక్యం తదితరులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో సుమారు 500 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారందరూ కూడా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యునిగా తాటిపర్తి జీవన్ రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల పట్టణ
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం నియోజకవర్గ
యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆకుల లింగారెడ్డి డాక్టర్ జంగిలి వెంకట్ ఎంబేరి నాగభూషణం ఆడేపు మధు తదితరులు పాల్గొన్నారు

ఉపాధి హామీ కూలీలను ఓట్లు అభ్యర్థించిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి) ఉపాధి హామీ పథకం కూలీలను కాంగ్రెస్ కు ఓటయ్యాల్సిందిగా అభ్యర్థించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు సంవత్సరంలో కనీసం వంద రోజులైనా పని కల్పించి బీద ప్రజలు పస్తులు ఉండకుండా చూడాలనే ఉద్దేశంతో దేశంలో ఉపాధి హామీ పథకాన్ని
ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు శుక్రవారం కోరుట్ల నియోజకవర్గంలోని కల్లూరు సర్పరాజ్ పల్లె గ్రామాల్లోని ఉపాధి హామీ కూలీలతో శుక్రవారం సమావేశమైన కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేద ప్రజల మంచి గురించే ఆలోచన చేస్తుందని బీజేపీ ప్రభుత్వం ధనవంతుల గురించి కార్పోరేట్ శక్తుల గురించి ఆలోచన చేస్తుందని బీజేపీ ఏ పథకాన్ని ప్రవేశపెట్టిన ధనవంతులకు లాభం చేకూర్చే పథకాలను ప్రవేశపెడుతుందని పేద ప్రజలకు మంచి జరగాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతుందన్నారు ఆ ఉద్దేశంతోనే దేశంలో ఆకలి చావు లు ఉండకూడదనే ఉద్దేశంతో ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని కానీ నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధి హామీ కూలీలకు కూలీ రేట్లు మాత్రం పెంచలేదని కానీ ప్రతి నిత్యవసర వస్తువుల ధరలు పెంచిందన్నారు పేద ప్రజలకు మేలు జరగాలంటే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీవన్ రెడ్డిని సంపూర్ణ మెజారిటీతో గెలిపించాల్సిందిగా కృష్ణారావు విజ్ఞప్తి చేశారు ఈ ఎన్నికల ప్రచారంలో జువాడి కృష్ణారావు తో పాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజాం రమేష్ గంగాధర్ ఉపాధి హామీ కూలీలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ఇంటి నుండి ఓటు హక్కు వినియోగం....

జగిత్యాల మే 03 (వుదయం ప్రతినిధి) ఇంటి నుండి బయటికి రాలేని పరిస్థితులలో ఉన్నటువంటి వయస్సు మళ్లీన వృద్ధులు అంగవైకల్యం కలిగిన వారికి ఇంటి నుండి ఓటు హక్కు వినియోగించుకోవడం జిల్లాలో జరుగుతున్నదని జిల్లా ఎన్నికల అధికారిణి కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా తెలిపారు లోకసభ ఎన్నికల దృష్ట్యా 85 ఏళ్లకు పై బడిన వృద్ధులు 40 కన్నా ఎక్కువ అంగ వైకల్యం కలిగి ఉంది ఇంటి నుండి బయటికి రాలేని వారికి ఇంటి నుండి ఓటుహక్కు వినియోగించుకోవడానికి జిల్లా వ్యాప్తంగా 36 టీములను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు నేటి నుండి రెండు రోజుల పాటు హెూం ఓటింగ్ ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని కోరుట్ల జగిత్యాల పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని ధర్మపురి నియోజకవర్గం లలో 849 మంది ఉన్నారని ఇందులో కోరుట్ల నియోజకవర్గంలో 216 జగిత్యాల నియోజకవర్గంలో 374 ధర్మపురి నియోజక వర్గంలో 259 మంది ఓటర్లు హెూం ఓటింగ్ వినియోగించు కోనున్నారని తెలిపారు మొదటి రోజున జిల్లా వ్యాప్తంగా 320 హెూం ఓటింగ్ లో పాల్గొని ఓటుహక్కు వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు

కథలాపూర్ మండలం బిజెపి అడ్డా...

భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ నాయకులు చేన్నమనేని వికాస్ రావు

కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి) దేశం సుభిక్షంగా సుసంపన్నంగా సురక్షితంగా అవినీతి త్రైతంగా ఉండాలంటే భారతీయ జనతా పార్టీకి ఓటు వేసే మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని ఎన్నుకోవాలని భారతీయ జనతా పార్టీ వేములవాడ నియోజకవర్గ నాయకులు డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు అన్నారు శుక్రవారం కథలాపూర్ మండలంలోని చింతకుంట రాజారాం తండా గంభీర్ పూర్ గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి రెండవసారి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ను గెలిపించాలని కోరారు రాజారామ్ తండా చింతకుంట గంభీర్పూర్ గ్రామాల్లో పలువురు యువకులు భారతీయ జనతా పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు రాజారామ్ తండాలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి బిజెపికి ఓటు వేయాలని అభ్యర్థించారు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు కరోనా సమయంలో దేశ ప్రజలకు ఉచితంగా వ్యాక్సిన్ ఉచిత అభియాన్ ని పంపిణీ చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సేవలను కొనియాడారు కథలాపూర్ మండలం బిజెపి అడ్డ అని అన్నారు మే 13వ తేదీ సోమవారం మన దేశ ధర్మ సంస్కృతుల సంరక్షణ కోసం మనమందరం ఓటును తప్పకుండా కమలం పువ్వు గుర్తుపై వేయాలి అమ్మ ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ సంపత్ భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి ఎడ్మాల వినోద్ రెడ్డి రాచమడుగు వెంకటేశ్వరరావు బద్రి సత్యం గాంధారి శ్రీనివాస్ కొండ అంజయ్య జలంధర్ మల్యాల మారుతి మల్లేశం ప్రణీత్ మహేష్ గిరిజ అంజయ్య జనార్దన్ వెంకటేష్ కమలాకర్ జలంధర్ భారతీయ జనతా పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

ప్రచారాన్ని ప్రారంభించిన జువ్వాడి నర్సింగరావు

కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి పట్టణ గోల్ హనుమాన్ దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి గెలుపు కొరకై గడవగడవకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఓటర్ల వద్దకు వెళ్లి చేతి గుర్తుపై ఓటు వేసి జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా 19 21 26 వ వార్డులలో ఓట్లను అభ్యర్థించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగారావు తో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు బూత్ ఇన్చార్జీలు యూత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

జీవన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించిన ఆడెపు కమల మధు

కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 15వ వార్డు హాజీపురాలో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించిన స్థానిక కౌన్సిలర్ ఆడెపు కమలా మధు ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలకు వివరిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు

బిఆర్ఎస్ కు మద్దతుగా ఓట్లు అభ్యర్థించిన ఎమ్మెల్యే సంజయ్

కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ మెయిన్ రోడ్డులో భారత రాష్ట్ర సమితి పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డికి మద్దతుగా కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ప్రతి షాప్కు వెళ్లి భారత రాష్ట్ర సమితి పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు అన్నం అనిల్ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ ఫహీం కో ఆప్షన్ సభ్యులు అన్వర్ భారత రాష్ట్ర సమితి వివిధ పార్టీ వివిధ హెూదాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

మాతృ సంస్థకు విచ్చేసిన మాజీ కౌన్సిలర్లు...

జిల్లా పద్మశాలి సేవా సంఘం కార్యదర్శి వీరభత్తిని శ్రీనివాస్ పద్మజ...

పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జీవన్ రెడ్డి

కోరుట్ల మే 03 (వుదయం ప్రతినిధి) జిల్లా పద్మశాలి సేవా సంఘం కార్యదర్శి వీరభత్తిని శ్రీనివాస్ పద్మజ దంపతులు శుక్రవారం ఎమ్మెల్సీ నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి సమక్షంలో మాతృ సంస్థకు విచ్చేసిన మాజీ కౌన్సిలర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జీవన్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వీడి టిఆర్ఎస్ పార్టీలోకి గత కొన్ని మాసాల
క్రితం వెళ్లినప్పటికీ జీవన్ రెడ్డి మంచి మనసును దూరం చేసుకున్నామన్న బాధ అనుక్షణం వెంటాడిందని ప్రస్తుతం జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ పాఠశాల జీవన్ రెడ్డి బరిలో ఉన్నందున అహర్నిశలు కష్టపడి వారి గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు పద్మశాలి కుల బాంధవులకు సరైన గౌరవం ప్రోత్సహం సమాజంలోని అన్ని వర్గాలకు
సరిగా న్యాయం జీవన్ రెడ్డి ద్వారానే లభిస్తుందన్న విచారణ మరొకసారి గుర్తు చేస్తూ మాకు మళ్ళీ మాతృ సంస్థకు రావడానికి అంగీకరించిన పార్టీ నాయకత్వాన్ని కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గిరి నాగభూషణం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమటాల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల గంగాధర్ పల్లెర్ల రాజు తదితరులు పాల్గొన్నారు